8లో..



# పోలింగ్ కేంద్రాలకు భారీ బందోబస్తు

- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్
- నాకా బందీలో 173 వాహనాల సీజ్


వరంగల్ వాయిస్
Evening Daily

సంపుటి : 05 | సంచిక : 008
పేజీలు : 08 | వెల: రూ.5/-
మంగళవారం
డిసెంబర్ 09, 2025
www.epaper.warangalvoice.net | www.warangalvoice.net


# మేడారానికి.. కొత్త సొబగులు













- శరవేగంగా అభివృద్ధి పనులు
- తుది దశకు అమ్మవార్ల గద్దెలు
- జాతర గడువులోగా పూర్తికి కంకణం
- మాస్టర్ ప్లాన్ ప్రకారమే నిర్మాణాలు
- నాణ్యతా ప్రమాణాలకు పెద్దపీట
- మంత్రులు పొంగులేటి, సీతక్క, కలెక్టర్ దివాకర ప్రత్యేక శ్రద్ధ

ఆసియాలోనే అతిపెద్ద ఆదివాసీల పండుగ శ్రీ సమ్మక్క – సారలమ్మ మహా జాతరకు కొత్త సొబగులు సంతరించుకోనుంది. జాతర సమీపిస్తున్న తరుణంలో మేడారంలో అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయి. జనవరి 28 నాటికి పనులన్నీ పూర్తి చేయాలనే లక్ష్యంతో ములుగు జిల్లా అధికార యంత్రాంగం యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టింది. వనదేవతల ప్రాంగణం ఆధునీకరణతోపాటు వివిధ అభివృద్ధి, విస్తరణ పనులు ఊపందుకున్నాయి. శ్రీ సమ్మక్క, సారలమ్మ గద్దెల పునరుద్ధరణ పనులు చకచకా సాగుతున్నాయి. గోవిందరాజు, పగిడిద్దరాజుల రాతి నిర్మాణాలు దాదాపు పూర్తయ్యే దశలో ఉన్నాయి. ఆలయ ప్రాంగణంలో ఫ్లోరింగ్, ప్రధాన ద్వారం వద్ద రాతి స్తంభాల నిర్మాణాలు, దైవ సన్నిధిలో గ్రానైట్ పనులు కొనసాగుతున్నాయి. చుట్టూ ప్రహరీ నిర్మాణం (ప్రకారం), ఆర్చి గేటు పనులు కూడా వేగవంతమయ్యాయి. పునర్నిర్మాణ పనులన్నీ గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు అనుగుణంగా, మాస్టర్ ప్లాన్ ప్రకారం జరుగుతున్నాయని అధికారులు ప్రకటిస్తున్నారు. అయితే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, నాణ్యతా ప్రమాణాల్లో రాజీ పడకుండా పనులు చేపట్టేలా ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా మంత్రి సీతక్క, కలెక్టర్ దివాకర టీఎస్ నిత్యం పర్యవేక్షిస్తూ కాంట్రాక్టర్లకు దిశా నిర్దేశం చేస్తున్నారు.

– వరంగల్ వాయిస్, ములుగు

వివరాలు 2లో..

# శ్రీ భద్రకాళీలో కేటుగాళ్లు

ఇద్దరు ఉద్యోగుల సస్పెన్షన్

8లో..



8లో..



# ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

- జిల్లా పరిశీలకులు శివకుమార్ నాయుడు
- మొదటి విడత మూడో ర్యాండమైజేషన్ పూర్తి

# గ్లోబల్ సమ్మిట్.. లోకల్ అట్రాక్షన్



## ఇందిరమ్మ చీరలో మంత్రి కొండా సురేఖ

తెలంగాణ రైజింగ్.. గ్లోబల్ సమ్మిట్ లో రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ లోకల్ అట్రాక్షన్ గా నిలిచారు. గ్లోబల్ సమ్మిట్‌లోకి మంత్రి సురేఖ ఇందిరమ్మ చీరలో అడుగు పెట్టి అందరినీ ఒక్కసారిగా సంభ్రమాశ్చర్యాలకు గురి చేశారు. సమ్మిట్ లోని అందరూ ఆమెను ఆత్మీయంగా పలకరించారు. తొలుత డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు తదితరులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి, ఇతర మంత్రివర్గ సహచరులుతో కలిసి కొండా సురేఖ తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమెను కలిసిన ప్రతి ఒక్కరూ సురేఖక్క.. ఇందిర్మమ్మ చీర బాగుంది అంటూ కితాబిచ్చారు. అటుతర్వాత మంత్రి సురేఖ దేవాదాయ, అటవీ, పర్యావరణ విభాగానికి సంబంధించిన ప్యానెల్ డిస్కషన్ లో పాల్గొన్నారు. సమ్మిట్ తర్వాత వివిధ స్టాల్స్ ను పరిశీలిస్తున్న సందర్భంలో మంత్రి సురేఖతో.. అందరూ సెల్ఫీలు తీసుకునేందుకు ఆసక్తి చూపించారు. సురేఖమ్మ.. ఇందిరమ్మ చీర అదుర్స్ అంటూ చెప్పుకొచ్చారు. – వరంగల్ వాయిస్, హైదరాబాద్